## పదవ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్

2 లో




# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

మంగళవారం | 11 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 7


# చీర్లవంచలో రూ.12 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు



## ఈ నెల14 లోగా తీగల వంతెన నిర్మాణ పనులు పూర్తికావాలి

### మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్10( మనంన్యూస్): కరీంనగర్ పర్యాటక శోభను పెంచుతూ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న తీగల వంతెన నిర్మాణ పనులను ఈ నెల 14 నాటికి పూర్తిచేయాలని రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. కరీంనగర్ రూపరేఖలను అభివృద్ధి పరుస్తూ విదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో పర్యాటకులను ఆకర్షించి పర్యాటక శొభ పరిడవిల్లేలా నిర్మిస్తున్న తీగల వంతెన నిర్మాణ పనులను సోమవారం మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కరీంనగర్ లోయర్ మానేరుపై విదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో

మిగతా 2లో..



## మంత్రి కే టీ రామారావు

### డా బీఆర్ అంబేద్కర్, చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

రాజన్న సిరిసిల్ల, ఎప్రిల్ 11, (మనం న్యూస్): తంగళ్లపల్లి మండలం చీర్లవంచలో నూతనంగా ఏర్పాటు చేసిన డా బి ఆర్ అంబేద్కర్, చాకలి ఐలమ్మ విగ్రహాలను రాష్ట్ర మంత్రి కే తారక రామారావు సోమవారం అవిష్కరించడంతో పాటు ఎస్సి, ముదిరాజ్

మిగతా 2లో..



# రియల్టర్ల మాయాజాలం

- కుదించుకుపోతున్న మత్తడి కాలువలు
- కిక్కురుమనని అధికారులు

హుజూరాబాద్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఇష్టారాజ్యం కొనసాగుతోంది. ప్రభుత్వ స్థలాలు, ఎస్సారెస్పీ కెనాల్లు లాంటి వేటినీ విడిచిపెట్టడం లేదు. పట్టణంలో ఉన్న మత్తడి కాలువలు కూడా వారి కబంధ హస్తాల్లో చిక్కుకుని నానాటికి కుదించుకుపోతున్నాయి. అక్రమంగా ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకుని, అనధికార లే అవుట్లతో భూములను విక్రయిస్తున్న రియల్టర్ల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నా, సంబంధిత మున్సిపల్ అధికారులు మాత్రం కిక్కురుమనడం లేదు.. మత్తడి కాలువలు కుదించుకుపోతూ, వర్షాకాలంలో మురుగు నీరు చేరి తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నామని స్థానికులు నెత్తీ నోరు కొట్టుకుని మొత్తుకుంటున్నా, మున్సిపల్ పాలకవర్గం, అధికారులు మాత్రం ప్రేక్షకపాత్రనే వహిస్తున్నారన్న అపవాదును ఎదుర్కొంటున్నారు... హుజూరాబాద్



పట్టణ విస్తీర్ణం పెరగడంతో పంట పొలాలకు రెక్కలొచ్చాయి. జమ్మికుంట రోడ్ ని ఆనుకుని ఉన్న మోడల్ చెరువు కింద సాగయ్యే వ్యవసాయ భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్నుపడి ధరలు అమాంతం

మిగతా 6లో..

## మొక్కజొన్న పంటపై రైతులకు అవగాహన



చిగురుమామిడి, ఏప్రిల్10 (మనం న్యూస్): చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామం లో హైటెక్ మొక్కజొన్న డిస్ట్రిబ్యూటర్ తాట్ల తిరుపతి అధ్వర్యంలో గంద్రత్ అనిల్ వ్యవసాయం క్షేత్రంలో సోమవారం హైటెక్ కంపెనీ మొక్కజొన్న పంట పై కంపెనీ అధికారి ఓరుగంటి రాజిరెడ్డి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఓరుగంటి రాజిరెడ్డి మాట్లాడుతూ 5106 రకం యొక్క దిగుబడి గురించి రైతులకు వివరించారు. రైతులు ఈ రకంను ఎంచుకొని అధిక లాభాలను పొందాలని కంపెనీ అధికారులు రైతులకు సూచించారు. అనంతరం డిస్ట్రిబ్యూటర్ తాట్ల తిరుపతిని కంపెనీ ప్రతినిధులు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేకొండ, ఏగ్లాస్ పూర్ ,మొగిలిపాలెం, బొమ్మనపెల్లి, బండారిపల్లే గ్రామాల రైతులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ మాడ తిరుపతి రెడ్డిడిస్ట్రిబ్యూటర్ తాట్ల తిరుపతి, రమేష్ , రైతులు ,తడితరులు ,పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### వైద్యాధికారి డా. ధర్మ నాయక్



చిగురుమామిడి,ఏప్రిల్10( మనంన్యూస్): కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డా. ధర్మ నాయక్ తెలిపారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఒగులాపూర్ గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మ నాయక్ మాట్లాడుతూ చిగురుమామిడి పరిధిలో 12554 మందికి స్క్రీనింగ్ చేయగా, 3025 మందికి రీడింగ్ అద్దాలను, 2472 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాల కోసం ఆర్డర్ పెట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, ఎంపీటీసీ అందే స్వప్న, ఉపసర్పంచ్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, క్యాంప్ మెడికల్ ఆఫీసర్ డా. నిర్మల, హెల్త్ సూపర్వైజర్ పద్మ, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ఏ. ఎన్.ఎమ్ కవిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కాలువ సిబ్బంది నిర్వాకంతో

## నీటమునిగిన పంటపొలాలు

### హిమ్మత్‌నగర్ గ్రామ రైతుల మండిపాటు



వీణ వంక- ఏప్రిల్ 10 మనం న్యూస్): మండలంలోని కిష్టంపేట గ్రా మం మీదుగా హిమ్మత్‌నగర్ కు వెళ్లే డిబిఎం-6 కాలువలో సాగు నీరు కాలువ పరిమాణం కన్నా ఎక్కువగా వదలడంతో వరిపంట కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో దాదాపు 50 ఎకరాలు పంట నీటముని గిందని హిమ్మత్‌నగర్ గ్రామ రైతులు కాలువ సిబ్బంది పనితీరుపై మండిపడుతున్నారు. పంటకు నీరు కావల్సినప్పుడు వదలడం చేతకాని సిబ్బందికి దాదాపు 90శాతం పంట కాలం పూర్తియి .వరిదాన్యం చేతికొచ్చాక కాలువనిండుగా సాగునీరు వదలడంతో తమ పొలాలను ముంచెత్తాయని ఆవేధన వ్యక్తం చేశారు. వెంటనే కాలువకు వదిలే నీటి సాంద్రతను తగ్గించాలని,ఈ కాలువపై అధికారుల కనీస పర్యవేక్షణ లేకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### కరీంనగర్‌లోని చౌరస్తాలను

# ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతాం

**- రూ.6.50 కోట్లతో 13 జంక్షన్ల అభివృద్ధి**

**- నిర్ణీత గడువులోగా ఐలాండ్ పనులు పూర్తి చేయాలి**

**మంత్రి గంగుల**



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 10 (మనం న్యూస్)ః కరీంనగర్‌లోని ప్రధాన చౌరస్తాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు.సోమవారం తెలంగాణచౌక్‌లో ఐలాండ్ నిర్మాణ పనులను నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పనుల్లో నాణ్యత పాటించాలని, నిర్ణీత గడువులోగా ఐలాండ్ పనులు పూర్తి కావాలని అధికారులకు సూచించారు. కరీంనగర్ లో జంక్షన్ ల అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ఈ పనులు పూర్తి అయిన తరువాత ట్రాఫిక్ సిగ్నల్స్ అందుబాటులోకి వస్తాయన్నారు. ఇప్పటికే నగరంలోని కోర్టు, బస్టాండ్, కమాన్ చౌరస్తాలను సుందరంగా తీర్చిదిద్దినట్లు, మిగతా చౌరస్తాలను కూడా అత్యంత సుందరంగా తయారు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నగరంలోకి స్వాగతం పలికే చౌరస్తాలను మరింత సుందరంగా వెల్లడించారు. ఈ మేరకు సుందరీకరణ పనుల కోసం ఆరున్నర కోట్ల రూపాయలను కేటాయించి 13 చౌరస్తాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### చీర్లవంచలో రూ.12 కోట్లతో

## పలు అభివృద్ధి కార్యక్రమాలు



మొదటి పేజీ తరువాయి..

కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ చీర్లవంచలో ఇప్పటివరకు రూ.12 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు.చీర్లవంచ గ్రామంలో ప్లాట్ లకు డబ్బులు రాని వారు, 18 సంవత్సరాలు నిండి డబ్బులు రాని వారికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ కు మిడ్ మానేరు జంక్షన్ అయ్యిందంటే కోదురు పాక,చీర్లవంచ గ్రామాలు, ఇతర గ్రామాల నిర్వాసిత ప్రజల త్యాగ ఫలితమే అన్నారు.350 ఎకరాలలో ఆక్వా హబ్ ఏర్పాటు చేయనున్నామని, స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి హబ్ లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. చీర్లవంచ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలను హై స్కూల్ గా అప్ గ్రేడ్ చేస్తామని, జూనియర్ కళాశాలను మంజూరు చేస్తామన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంజూరు చేస్తామన్నారు.ఎల్లమ్మ గుడి, వేణుగోపాల స్వామి ఆలయంను నిర్మిస్తామన్నారు. రజక సంఘం, రెడ్డి, గంగపుత్ర, యాదవ సహా అన్ని కుల సంఘాలకు కమ్యూనిటి భవనాలు నిర్మిస్తామని, గోడౌన్ నిర్మిస్తాం అన్నారు. ఊరంతా ఉపయోగపడేలా ఫంక్షన్ హాల్ నిర్మిస్తామని, దళితులలో ఉన్న పేదరికం ను నిర్మూలించేందుకు దళిత బంధు కార్యక్రమం రువుదిద్దుకుందని అన్నారు. చీర్లవంచ గ్రామంలో దశల వారీగా దళిత బంధును వర్తింపజేస్తామని, గృహ లక్ష్మీ కార్యక్రమం కింద ప్లాట్ ఉండి ఇళ్లు లేని వారికి ఒక్కొక్కరికి రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు రాని వారినీ గుర్తించి అర్హులందరికీ న్యాయం చేస్తామన్నారు.రూ. 10 కోట్లతో రెండు నెలల్లో చీర్లవంచ గ్రామం నుండి సిరిసిల్ల వరకూ రోడ్డుకు మరమ్మతులు పూర్తిచేస్తామని పేర్కొన్నారు.

### ఈ నెల14 లోగా తీగల వంతెన నిర్మాణ పనులు పూర్తికావాలి

మొదటి పేజీ తరువాయి..

నిర్మిస్తున్న తీగల వంతెన నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేసి ఈ నెల 14 నుండి రాకపోకలు ప్రారంభించాలని సంబంధిత శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. బ్రిడ్జి మొదలు సదాశివల్లి వరకు రోడ్డు నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తయ్యేలా చర్యలను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ వై. సునీల్ రావు, జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్, సిపి సుబ్బారాయుడు, ఈ ఈ సాంబశివరావు,అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి పరీక్షలను

## ప్రశాంతంగా నిర్వహించాలి

కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్10 (మనంన్యూస్): జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పగడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్ తెలిపారు.సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కార్ఖానాగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పోలీస్ కమీషనర్ సుబ్బారాయుడుతో కలిసి పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు సక్రమంగా జరగాలని ఆన్నారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలను ప్రశాంతంగా వ్రాయాలని, ఎటువంటి ఇబ్బందులు ఉన్న ఇన్విజిలేటర్లకు తెలియజేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో మంచినీటిని అందించాలని, ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను, సెల్ ఫోన్స్ విద్యార్థులు, సిబ్బంది, మరెవరు కూడా పరీక్ష కేంద్రంలోనికి తీసుకురాకుండ చూడాలని ఆదేశించారు.

## అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని కాపాడాలి

### కాంగ్రెస్ పట్టణ మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు

### కలెక్టర్‌కు ఫిర్యాదు



జమ్మికుంట, ఏప్రిల్ 10 (మనం న్యూస్)ః జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని కొత్తపల్లి, ధర్మారం (పి.బి.) రెవెన్యూ పరిధిలో ఆక్రవణకు గురైన సర్వేనం. 431 ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజు వేంకటేశ్వర్లు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు భూబకాసురులు అధికార పార్టీ నాయకుల అండదండలతో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి తప్పుడు పత్రాలు సృష్టించారన్నారు. జమ్మికుంట మున్సిపాలిటి- కొత్తపల్లి, ధర్మారం (పి.బి.) రెవెన్యూ పరిధిలోని సర్వేనం. 431లో 6.30 ఎకరాల భూమి ఉండగా ఇందులో నుండి కొంత భాగం కొత్తపల్లి శ్మశానవాటికకు కేటాయించారని, మరికొంత భాగం బీడికార్మికులతో పాటు మసీదు నిర్మాణానికి, నిరుపేదల ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చారని తెలిపారు. మిగతా ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేసుకొని అక్రమించుకున్నారని తె లిపారు. ఈ భూమి సర్వేనెంబర్ మార్చి వారి పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారని ఆయన ఆరోపించారు. 431 సర్వే నంబర్ లో గల ప్రభుత్వ భూమిని జిల్లా స్థాయిలోని ఉన్నతాధికారులచే సర్వే చేయించి అట్టి భూమికి హద్దులు ఏర్పాటు చేసి కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు . గతంలో తప్పుడు పత్రాలు సృష్టించి ప్రభుత్వ స్థలాలను అక్రమించుకున్న దాఖలాలు కూడా ఉన్నాయని, వాటిపైన కూడా తక్షణమే విచారణ జరిపించాలని కోరారు.

# ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్‌లో
# పారమిత విద్యార్థులకు అవార్డులు



కరీంనగర్ ఎడ్యూకేషన్, ఏప్రిల్10 (మనంన్యూస్): ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్, ముంబై ఆధ్వర్యం లో ఇటీవల జరిగిన గణితం సైన్స్ టాలెంట్ ఒలింపియాడ్ లో స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాల కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ర్యాంకులు పొందారని ప్రిన్సిపాల్ సంజయ్ భట్టాచార్య తెలిపారు. గణిత ఒలింపియాడ్ లో 6వ తరగతికి చెందిన వి.హర్షిణి రాష్ట్రస్థాయిలో 4 వ స్థానం, 7 వ తరగతికి చెందిన అర్హాన్ లతీఫ్ రాష్ట్రస్థాయిలో 6 వ స్థానం, 8 వ తరగతికి చెందిన కె.శ్రేయాన్ష్ రాష్ట్రస్థాయిలో 16 వ స్థానం, సైన్స్ ఒలింపియాడ్ లో 7వ తరగతికి చెందిన పి.రిధి రాష్ట్రస్థాయిలో 16వ స్థానం, 6వ తరగతికి చెందిన జి.సంతోష్ రాష్ట్రస్థాయిలో 17 వ స్థానం, 8వ తరగతికి చెందిన ఆర్.హాసిని రాష్ట్రస్థాయిలో 18 వ స్థానం సాధించారన్నారు. రాష్ట్రస్థాయి మొదటి 20 స్థానాలలో 6 స్థానాలు పారమిత విద్యార్థులు పొందడం గర్వించదగిన విషయమని సంజయ్ భట్టాచార్య తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ లో రాష్ట్రస్థాయి అవార్డులు పొందిన విద్యార్థులను పాఠశాలల చైర్మన్ డా ఇ.ప్రసాదరావుప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రాకేశ్, వినోద్ రావు, శ్రీ ప్రసాద్ మరియు ప్రిన్సిపాల్ సంజయ్ భట్టాచార్య, ప్రోగ్రాంహెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు లక్ష్మిదీప్తి, రబీంద్ర పాత్రో, హరిప్రియ , ఉపాధ్యాయులు ప్రదీప్ పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణీలో నగదు బదిలీ చేయాలి



తిమ్మాపూర్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): గొర్రెలకు బదులు నగదు బదిలీ చేయాలని కోరుతూ గొర్రెలు మేకల పెంపకదార్ల సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోమానకొండూరు శాసనసభ్యులు రసమయి బాలకిషన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.రసమయి మాట్లాడుతూ లోగడ మొదటి విడత గొర్రెల పంపిణీలో జరిగిన విధంగా అవకతవకలకు తావులేకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకం అమలు అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. గొల్ల కురుమలకు ఇప్పుడు జరిగే పంపిణీ లో వారికి నచ్చిన విధంగా గొర్రెలు కొనుగోలు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటుందని రసమయి తెలిపారు. తనవంతుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి గొల్ల కురుమలకు న్యాయం చేకూరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపక దార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పొనగాని మహేష్ , జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్, నాయకులు రవ్వ రాజు, కాల్వ నర్సయ్య, తమ్మనవేణి ఓదెలు, కసాడి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



గోదావరిఖని, ఏప్రిల్ 10 (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులుగా అలాడీ శ్రీనివాసరావును సోమవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నియమించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పథకాలను గడప గడపకు తీసుకువేళ్లాలనీ, బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, పార్టీ విస్తరణకు పాటుపడాలని సూచించారు.

## పెన్షనర్ల డిమాండ్స్‌ను వెంటనే పరిష్కరించాలి

**బిజెపి పెన్షనర్ సెల్ డిమాండ్**



కరీంనగర్,ఏప్రిల్10( మనంన్యూస్): పెన్షనర్స్ కు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ముందు పెన్షనర్స్ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు బిజెపి విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయ జిల్లాసెల్ పూర్తి మద్దతు తెలిపారు.అనంతరం ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సెల్ నాయకులు లాల మురళి, రాష్ట్రసెల్ నాయకులు నరహరి లక్ష్మారెడ్డి ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి దాదాపు 35 సంవత్సరాలు ప్రభుత్వ శాఖలో పనిచేస్తూ ప్రభుత్వానికి తమ సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్లకు మొదటి తేదీన జీతాలు చెల్లించాలన్నారు. రావలసిన మూడు డి ఏ లను ప్రకటించాలని, ప్రతి జిల్లాలో వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు.నగదు రహిత వైద్య చికిత్సలు అన్ని వైద్య శాలలలో అందించాలన్నారు. పై సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## భక్తుల సౌకర్యార్థం బోర్ ప్రారంభం



వీణవంక- ఏప్రిల్ 10(మనం న్యూస్): మండలంలోని ఘన్ముక్ల గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో మండల పరిషత్ నుండి మంజూరైన నిధులతో ఆలయానికి వచ్చే భక్తులకు త్రాగునీటి సౌకర్యార్థం కోసం సోమవారం నూతన బోర్‌వెల్‌ను స్థానిక ఎంపిటిసి ,జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జున్నూతుల సునీత మల్లారెడ్డి, ఉపసర్పంచ్ కొమురయ్య, వార్డు సభ్యులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటింటా తెలుగుదేశం

**టిడిపి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్**

**మానుకా ప్రవీణ్ కుమార్**



మల్లాపూర్ ఏప్రిల్ 10 ( మనం న్యూస్ ): ఇంటింటా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఇంటింటా తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గడప గడపకు వెళుతూ తెలుగుదేశం పార్టీని గతంలో పార్టీ చేపట్టిన కార్యక్రమాలు వివరిస్తుంటే ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో పార్టీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ పట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎండి సాదుల్లా, టిడిపి సీనియర్ నాయకులు ముత్యంపేట్ వెంకట్, గజ్జలి రాజ గణేష్, ఎనుగందుల శ్రీనివాస్, నిమ్మల రాములు, మారుతి, రాజేందర్, రాజశేఖర్, సాగర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైకాలజిస్ట్‌ల సంఘం
## జిల్లా అధ్యక్షుడిగా ఎర్రా మల్లేశం



కొత్తపల్లి ఏప్రిల్ 10 మనం న్యూస్: తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా ఎర్రామల్లేశం రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .రేకుర్తి శాన్విజూనియర్ కళాశాల ,డిఫెన్స్ అకాడమీ లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కె అనిత ,వి సతీష్ ,జి నాగేశ్వర్ ,ప్రధాన కార్యదర్శిగా ఎస్ ఐలయ్య సంయుక్త కార్యదర్శులుగా ఎం శ్రీనివాస్, భూమేష్, వి జగన్మోహన్, కోశాధికారిగా రేష్మ రాష్ట్ర ప్రతినిధిగా వి శివకుమార్ కార్యవర్గ సభ్యులుగా ఎం శ్రీనివాస్, వీర గోపాల్, రాధిక , సహోదర్, ఆంజనేయులు ,నరసింగం కుమారస్వామి లను ఎన్నుకున్నారు.

## జిల్లా రా రైస్ మిల్లర్స్ కార్యవర్గం ఎన్నిక



రాజన్న సిరిసిల్ల, ఎప్రిల్ 11, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా రా రైస్ మిల్లర్స్ కార్యవర్గంను సోమవారం అగ్రహారం జూడ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పబ్బ నాగరాజు, ఉపాధ్యక్షులుగా వెన్నమనేని వంశీ కృష్ణారావు, కోశాధికారిగా చేపూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సందుపట్ల రాజిరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా గరిపెల్లి ప్రభాకర్ లను ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళలు స్వయం ఉపాధి రంగాలలో రాణించాలి

## సర్పంచ్ గంట పద్మ రమణారెడ్డి

రామగిరి,ఏప్రిల్ 10 మనం న్యూస్ : మహిళలు స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని పురుషులతో సమానంగా రాణించాలని సర్పంచ్ గంట పద్మ వెంకట రమణా రెడ్డి అన్నారు. సోమవారం రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు తన్నీరు శ్రీదేవి ఆధ్వర్యంలో 35 మంది మహిళలకు 90 రోజుల పాటు మగ్గం వర్క్‌లో శిక్షణ పూర్తి చేయగా సర్పంచ్ గంట పద్మ వెంకట రమణా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళా సాధికారత,సంక్షేమం,ఆర్థిక ప్రగతి కోసం సింగరేణి సేవా సమితి చేయూతనిస్తుందని,సింగరేణి వ్యాప్తంగా సేవా సమితి ద్వారా ఎంతో మంది మహిళలు వారి కాళ్లపై వారు నిలబడుతూ కుటుంబాలకు పెద్ద దిక్కుగా నిలిచేలా ప్రోత్సహిస్తున్న సింగరేణి సేవా సమితి వారికి ధన్యవాదాలు తెలిపారు. మహిళలు పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లో రాణించాలని,సింగరేణి సేవా సమితి ద్వారా ఉచిత కోర్సులలో శిక్షణ పొంది మహిళలు సొంతంగా షాపులను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచించారు. సేవా సమితి ద్వారా మహిళలకు రానున్న రోజుల్లో మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని,గ్రామంలో మహిళకు ఉచిత



శిక్షణ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ చేతి భాగ్యలక్ష్మీ,మహిళలు పాల్గొన్నారు.

## దళితబంధు యూనిట్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి

### డ్రోన్‌లు వాడకం ద్వారా రైతులకు ఎంతో మేలు



వీణవంక-ఏప్రిల్ 10(మనం న్యూస్): డ్రోన్‌ల వాడకం ద్వారా రైతులు అతి తక్కువ సమయంలో పంటపై పురుగుమందులు పిచికారి చేసుకోవచ్చని, రైతులకు కూలీల సమస్యతో పాటు శరీరం పై పురుగుమందుల ప్రభావం ఉండదని ప్రభుత్వ విప్ ,శాసన మండలి సభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలం లోని ఘన్ముక్ల గ్రామానికి చెందిన గాజుల మహేందర్‌కు దళితబంధు పథకం ద్వారా మంజూరైన డ్రోన్ ను కౌశిక్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపిటిసి ఫోరం నాగిడి సంజీవరెడ్డి, సర్పంచ్‌లు జున్నూతుల సునీత మల్లారెడ్డి, నీల కుమారస్వామి, ఉపసర్పంచ్ కొమురయ్య,వార్డుసభ్యులు గాజుల దావీద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘన్ముక్లలో కంటివెలుగు ప్రారంభం



వీణవంక-ఏప్రిల్ 10(మనం న్యూస్): మండలంలోని ఘన్ముక్ల గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జున్నూతుల సునీత మల్లారెడ్డి, ఎంపిటిసి నాగిడి సంజీవరెడ్డి లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలతో కంటివెలుగు పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిందని, ఈ కార్యక్రమం గ్రామంలో పది రోజుల పాటు కొనసాగుతుందని, ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కొమురయ్య, గ్రామ కార్యదర్శి శ్రీధర్, కారోబారు శ్రీనివాస్, వైద్యులు, వార్డు సభ్యులు గాజుల దావీద్, నసీరోద్దిన్ ,మల్లయ్య,లవయ్య,అంగన్‌వాడి ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఐ రవీందర్‌కు శుభాకాంక్షలు తెలిపిన రాజ్‌కుమార్




వీణవంక-ఏప్రిల్10(మనంన్యూస్): జమ్మికుంట పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా నూతనంగా నియమితులైన బర్పాటి రవీందర్‌కు మండలంలోని కొండపాక గ్రామ ఉపసర్పంచ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామగుండం రాజ్‌కుమార్ సోమవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రాలు అందజేసిన ఆర్జీ-3 జియం



రామగిరి,ఏప్రిల్ 10 మనం న్యూస్ : సోమవారం ఉదయం 10 గంటలకు జియం కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో ఆర్జీ-3 మరియు ఏపిఏ యస్ ఓ టు జియంలు రఘుపతి,బైద్య కొత్తగా కారుణ్య నియామకాలు పొందిన ఆర్జీ-3 తరపున ఏడుగురు ఏపిఏ నుండి ఇద్దరు అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్జీ-3 జిం మాట్లాడుతూ మీ తండ్రి లేదా మామ తమ బాధ్యతలను మీరు నెరవేరుస్తారనే నమ్మకంతో మీకు ఉద్యోగమిచ్చారు. ప్రతిరోజు విధులకు హాజరై రక్షణతో కూడిన పనిచేసి మీ కుటుంబాలకు అండగా నిలవలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ గౌతం శంకరయ్య, సియం ఓఎఐ ప్రతినిధి వెంకటేశ్వర్లు,ఐఇడి డిజియం చంద్రశేఖర్,డిజియం విటిసి హేప్ బాబు,బిజియం పర్సనల్ విలాస్ శ్రీనివాస్,పోతేదార్,డివైపియం మారుతి,రెసిడెన్షియల్ కమిటీ సభ్యులు రామారావు పాల్గొన్నారు.

## నాగేపల్లి ఆటో యూనియన్ నూతన కార్యవర్గం



రామగిరి,ఏప్రిల్ 10 మనం న్యూస్ : నాగేపల్లి విఘ్నేశ్వర ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా పూదరి సత్యనారాయణగౌడ్,అధ్యక్షునిగా సట్ల రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులుగా కన్నూరి దుర్గయ్య, నాడెం కుమార్,ప్రధానకార్యదర్శిగా ఎర్రం శంకర్,సహాయ కార్యదర్శిగా నాడెం ఓదెలు,కోశాధికారిగా పొన్నం శ్రీనివాస్,ముఖ్య సలహాదారులుగా కొండవేన ఓదెలు,పాశం కొంరయ్య, కార్యవర్గ సభ్యులుగా కొత్త రవి,తోకల మధునయ్య, మడిపెల్లి మొగిలి,బుద్దార్థి రమేష్,వీరవేన సది,కన్నూరి నాగేష్,ఎలువాక రవి,మాటేటి శంకర్‌లు ఎంపికయ్యారు.

## గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం(జీకెఎస్ఎస్) ద్వితీయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయండి



ముత్తారం,ఏప్రిల్ 10 మనం న్యూస్ : ముత్తారం మండల కేంద్రంలో గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కాసు తిరుపతి యాదవ్,ప్రధాన కార్యదర్శి చెల్కల యుగేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన జరిగిన ఈ నెల 13వ తేదీన పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్ లో నిర్వహించే గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ద్వితీయ వార్షికోత్సవానికి మండలంలోని యాదవ సోదరులందరూ తప్పక హాజరు కావాలని కరపత్రాలు విడుదల చేసి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ జాతి కోసం చేపట్టే కార్యక్రమాన్ని విజయవతం చేయాలని,ఇట్టి కార్యక్రమానికి రాష్ట్రస్థాయి సంఘం నాయకులు,ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు మంత్రులు, ఎమ్మెల్యేలు, వస్తారని, బీసీల ఆరాధ్యదైవమైన బీపీ మండల విగ్రహానికి భూమి పూజ కార్యక్రమం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల అధ్యక్షులు,కార్యదర్శులు పాల్గొన్నారు.

## ముత్తారం మండలంలోని బగుళ్ల దేవస్థానానికి నిధులు మంజూరు చేయాలని

### కలెక్టర్‌కు వినతపత్రం సమర్పించిన మచ్చుపేట గ్రామప్రజలు



ముత్తారం,ఏప్రిల్ 10 మనం న్యూస్ : ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామపంచాయతీ పరిధిలోని బగుళ్ళలో శివాలయం,రామాలయము,జోడు లింగాలు,గణపతి,హనుమాన్ టెంపుల్స్,నాగులమ్మ దేవాలయాలు కలవు,బగుళ్ళలో పురాతన కాలంలో ఆలయాలను నిర్మించారు. బగుళ్ల దేవాలయంనకు కాశి నుండి నీరు వస్తుంది. అక్కడికి చాలామంది భక్తులు పుణ్యసాన్నాలకు వస్తు ఉంటారు. బగుళ్ళ దేవాలయంనకు చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాలు,ఉమ్మడి జిల్లాల నుండి అనేక భక్తులు వస్తారు. వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు,లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. దేవస్థానానికి విద్యుత్ సౌకర్యం,అభివృద్ధి నిధులు మంజూరు చేయించగలరని మచ్చుపేట గ్రామస్థులు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో దుండే రాజేశం,చిలివేరి లక్ష్మణ్,కలవేన శ్రీను,గోర్ల స్వామి తిరుమల,రాజు,జెట్టవేనా రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప డిగ్రీ కళాశాల వార్షికోత్సవం




సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 10 (మనం న్యూస్)ః పట్టణంలోని అయ్యప్ప డిగ్రీ కళాశాల వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బలగం సినిమా డైరెక్టర్ వెల్దండి వేణు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని దాని సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. లక్ష్య సాధనలో చిన్న చిన్న అవాంతరాలు ఎదురైనా, నిరాశ చెందకుండా దాన్ని సాధించడమే ధ్యేయంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త వడ్డేపల్లి కృష్ణ, పాత్రికేయులు కాయితి బాలు, నక్క శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపాల్ డైరెక్టర్ వడ్నాల శ్రీనివాస్, డైరెక్టర్లు రేషం శ్రీకాంత్, నేరెళ్ల రమేష్, గెంట్యాల భూమేష్, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేణికుంట మాల కుల సంఘ కార్యవర్గ ఎన్నిక



తిమ్మాపూర్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో జరిగిన మాల కుల సంఘ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా ఎలుక ఆంజనేయులు, ఉపాధ్యక్షులు చెవుల తిరుపతి, ప్రధాన కార్యదర్శి, ఎలుక రాములు, సంయుక్త కార్యదర్శి సంటి సురేష్, కోశాధికారి జక్కి అనిల్, గౌరవ అధ్యక్షులు కోడి కనకయ్య, ఎలుక రాజు, గౌరవ సలహాదారు చెవుల అంజయ్య, ఎలుక చంద్రయ్య, ఈసరి రవి, కార్యవర్గ సభ్యులు న్యాత కొమురయ్య, మొగురం రాములు, కొర్రి కొమురయ్య, కర్ర కొమురయ్య, ఎలుక రవి, కర్ర రామచంద్రం, కర్ర అనిల్, చెవుల తిరుమలయ్య, ఎలుక మహేందర్, ఎలుగు చంద్రయ్య లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎలుక ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామంలోని మాల కులస్తులందరూ ఐకమత్యంతో కలిసిమెలిసి ఉంటూ, సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. తన వంతుగా సంఘం, కులస్తుల అభివృద్ధికి సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు.

## వర్క్ టు ఓనర్ షెడ్లను పరిశీలించిన

# చేనేత కార్మిక సంఘ నాయకులు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 10 (మనం న్యూస్)ః రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న వర్కర్ టు ఓనర్ షెడ్లను లాల్ బావుట చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ నాయకులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పంతం రవి మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం సిరిసిల్లలోని పరమగ్గాలపై ఆధారపడిన కార్మికులను ఓనర్లుగా చేయాలని, షెడ్ల నిర్మాణం పూర్తి చేసి, మౌలిక సదుపాయాలైన రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమండ్ చేశారు. పనుల నిర్మాణంలో జాప్యం జరుగుతుందని, త్వరితగతిన పనులను పూర్తి చేసి, సిరిసిల్ల పవర్ లూమ్ కార్మికులను యజమానుల శ్రమదోపిడి నుండి విముక్తి కల్పించాలన్నారు. ఇక్కడి పవర్లూమ్ కార్మికుల ఓట్లతో గెలిచిన ఎంపీ బండి సంజయ్ ఇప్పటివరకు సిరిసిల్ల ప్రజలకు గాని, ఇక్కడికి పవర్ లూం కార్మిక వర్గానికి కానీ ఒరగబెట్టింది ఏమీలేదన్నారు. ఇప్పటికైనా కార్మిక వర్గం రుణం తీర్చుకోవాలంటే పవర్లూమ్ కార్మికులకు కేంద్రం నుండి 50 శాతం నిధులను తెప్పించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని, లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో ఇక్కడి ప్రజల తిరస్కారానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కడారి రాములు, నాయకులు మంచి కట్ల



రమేష్, రామన్న, సోమ నాగరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## రఘునందన్‌రావును సన్మానించిన బిజెపి నాయకులు



కరీంనగర్, ఏప్రిల్ 10 (మనం న్యూస్)ః కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్ని కైన భూపాల్ రావు రఘునందన్ రావును ఈస్ట్ జోన్ బీజేపీ కార్యాలయంలో జోన్ అధ్యక్షులు అవుదుర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ క్షేత్రంలో వివిధ శాఖల్లో అనేక బాధ్యతలు నిర్వహిం చిన రఘునందన్‌రావు, గతంలోనూ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారని గుర్తు చేశారు. న్యాయపరమైన అనేక సమస్యలతో సతమతమై, బాధలో ఉన్నవారు తన దగ్గరకు వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయ సలహాలు, సూచనలిస్తూ ప్రజలకు చేరువయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దిండిగాల మధు, సీనియర్ నాయకులు చింతల కిషన్, ఈస్ట్ జోన్ ఉపాధ్యక్షులు పోరెడ్డి శ్రీధర్, తోట సాగర్, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్, బిజెపి సీనియర్ నాయకులు కుంటల మధు, లక్కాకుల ముని, బెల్లం నరేందర్, నగర బిజెపి అధ్యక్షులు బంగారు రాజేంద్రప్రసాద్, నాయకులు విద్యాసాగర్ రెడ్డి, శరత్‌చంద్ర పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవం

## హాజరైన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



కోనరావుపేట,ఏప్రిల్ 10( మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామంలో బీరప్ప కామరతి ల కళ్యాణ మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి కళ్యాణ మహోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యా లతో ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నారు.ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వంశీ కృష్ణారావు, బొజ్జ మల్లేశం కురుమ సంఘం అధ్యక్షుడు ఈరుమల్ల తిరుపతి ఉపాధ్యక్షుడు జడ మల్లేశంపెద్ద కురుమ ఇరుమళ్ళ కనకయ్య, వేములవాడ మండలం కురుమ సంఘం అధ్యక్షుడు ముత్త మహేష్ పి ఏ సి ఎస్ డైరెక్టర్ కాసారం శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు తీగల శ్రీనివాస్, దేవరాజు, పరుశరాములు, బాలమల్లు దేవయ్య, మహేష్, నాగరాజు, తిరుపతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సూచన బోర్డులు ఏర్పాటు చేయాలి

కోనరావుపేట ఏప్రిల్ 10, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కేంద్రంలోని తహసిల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంతో పాటు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ రాజన్న సిరిసిల్ల జిల్లా జాయింట్ సెక్రటరీ నేవూరి రత్నాకర్ ఆధ్వర్యంలో తహసిల్దార్ జక్కని నరేందర్, ఎంపీడీవో రామకృష్ణకు సోమవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి పరిజ్ఞానం, దరఖాస్తు రాసే విధానం, దరఖాస్తు ఎవరికి చేసుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. సమాచార హక్కు చట్టం 2005 పై ప్రజలకు అవగాహన కల్పించాలని పౌర సమాచార అప్పిలేట్ అధికారి, ఫోన్ నెంబరు తదితర అంశాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ దూస సత్యనారాయణ, ఎర్ర బాలకిషన్, యశోద రాజు, జింక నరేష్, సిసిఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## యువతే బిఆర్ఎస్‌కు బలం

## కార్యకర్తలంతా గులాబీ సైనికులు: ఎమ్మెల్యే



రామడుగు, ఏప్రిల్ 10 (మనం న్యూస్)ః యువతే బిఆర్ఎస్‌కు బలమని, కార్యకర్తలంతా గులాబీ సైనికులని చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ అన్నారు. సోమవారం బూరుగుపల్లి లోని ఆయన నివాసంలో రామడుగు మండల యువ నాయకులతో సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ యువత క్రియాశీలకంగా వ్యవహరించి, రానున్న రోజుల్లో కేసిఆర్ నాయకత్వంలో పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడంలో భాగస్వామ్యమై రాష్ట్రంలో మరోసారి గులాబీ జెండాను రెపరెపలాడించాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారమే ధ్యేయంగా విధంగా ప్రతి బిఆర్ఎస్ యువత గులాబీ సైనికుడై ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు ఆరేపల్లి ప్రశాంత్, ఉపాధ్యక్షులు భూదారపు కార్తీక్, ఆర్గనైజింగ్ కార్యదర్శి, బీరెల్లి అనిల్, సీనియర్ నాయకులు కలిపాక కమలాకర్, మండల కోశాధికారి మేకల బీరేష్, గ్రామ యూత్ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రియల్టర్ల మాయాజాలం



మొదటి పేజీ తరువాయి..

పెరిగి ఆకాశానంటుకున్నాయి. సామాన్యుడు కొనలేని స్థితిలో ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. అనధికార వెంచర్లు వేస్తూ కోట్లాది రూపాయల రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. వెంచర్లకు ఎలాంటి అనుమతులు లేకున్నా రిజిస్ట్రేషన్లు జరుగుచున్నాయని మాముళ్ల మత్తులో నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నట్లు ప్రచారం కొనసాగుతుంది. వందల ఎకరాల పంట పొలాలకు మత్తడి ద్వారా నీరందాల్సి ఉండగా మోడల్ చెరువుకు దిగువనున్న గుండ్ల చెరువుకు లింక్ ద్వారా గొలుసు కాలువలు న్నాయి. కాని ప్రస్తుతం అవి కనిపించకుండా పోయాయి. కొన్నింటిని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు వాటి దారి మళ్ళించారు. కబ్జా కోరల్లో చిక్కుకున్న గొలుసు కాలువలు వాటి విస్తీర్ణం కోల్పోయి కుదించబడ్డాయి. నాలా కన్వర్షన్ మాట దేవుడెరుగు కాని అక్కడ నిర్మాణాలు జరిగితే భవిష్యత్ లో ముంపుకు గురవడం ఖాయమనే ఆందోళన వ్యక్తమవుతోంది. మోడల్ చెరువు నుండి నీరు విడుదలై ఎడమ కాలువల్లో భాగమైన మొదటి గొలుసు కాలువ ద్వారా మోడల్ చెరువు మొదలుకొని సిర్సపల్లి క్రాస్ రోడ్ లోని చంద్రోని కుంట లోకి నీరు చేరాలి. కాని ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆ కాలువ మూసివేసారు. చంద్రోని కుంటకు నీరు అందక త్వరలో ఎండిపోయి కబ్జా కు కూడా గురయ్యే అవకాశం లేక పోలేదు. కాగా సిర్సపల్లి క్రాస్ రోడ్ పై భాగం పొలాలకు నీరందడం లేదని ఆరోపణలున్నాయి. పలువురు రియల్ వ్యాపారులు అక్రమంగా కింది పొలాలకు నీరందించే మెయిన్ లైన్‌కు అడ్డుగోడ నిర్మించడంతో పాటు కాలువ ఎడమ మార్గాన్ని కుడికి మార్చినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పట్టణంలోని లక్కి వైన్స్ పక్కనున్న గొలుసు కాలువ మోడల్ చెరువు తూము ద్వారా నీరు విడుదలై గుండ్ల చెరువుకు జమ్మికుంట రోడ్ దాటి వెళ్ళాల్సి ఉంది. కానీ కమర్షియల్ ల్యాండ్ కు ధర ఎక్కువ ఉండడంతో ఆ కల్వర్ట్ మార్గం ముందు మట్టి పోసి వైన్స్ వెనక మార్గం నుండి రెడ్డి కాలనీ లోకి నీరు వెళ్ళే దారిని మరల్చారని ప్రజలు చెబుతున్నారు. అదే విధంగా రెడ్డి కాలనీ వెళ్ళే మార్గ మధ్య కల్వర్టు ద్వారా మోడల్ చెరువు నుండి గుండ్ల చెరువు లోనికి నీరు చేరుతున్నాయి. జమ్మికుంట రోడ్ ఎత్తు పెరగడంతో రెడ్డి కాలనీ లోని ఇండ్లు వెంచర్లు ముంపుకు గురై, వర్షాకాలంలో ఈ ప్రాంతంలోని వ్యవసాయ భూములు, ప్లాట్లు, మెయిన్ రోడ్ సైతం వరద నీట మునుగుతున్నాయి. సాయి రూప గార్డెన్ ని అనుకుని ఉన్న నాలా గుండ్ల చెరువుకు నీరందిస్తుంది. కాగా మోడల్ చెరువు చివరి తూము ఐనటువంటి మామిండ్ల వాడ ఉర్దూ భవన్ వెనక దారి నుండి నీరు ప్రవహించి పంటపొలాలకు నీరందించాలి. కాని చాలా ఏళ్ళుగా మామిండ్ల వాడ ఏరియా విస్తీర్ణం పెరగడంతో అక్కడి గొలుసు కాలువ ఆక్రమణకు గురైందనే ఆరోపణలున్నాయి. కాలువ కబ్జాకు గురవడం మూలంగా దాని విస్తీర్ణం కూడా తగ్గింది. కాలువ స్థానం లో ఇళ్ళ నిర్మాణాలు ప్రహరి గోడలు నిర్మించారని, వర్షాలు పడ్డప్పుడు కాలువకు దారి లేక దిగువన ఉన్న పంట పొలాలు నీట మునుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం.. ప్రజలకు శాపం..**



పట్టణంలోని కాలువలు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమణలకు గురిచేసి లక్షల రూపాయలను దండుకుంటున్న రియల్ వ్యాపారులు మాయమాటలు చెబుతూ క్రయ విక్రయాల అనంతరం మొహం చాటేస్తున్నారు. మిషన్ కాకతీయ లాంటి గొప్ప పథకాలు ప్రభుతం చేపడుతున్నప్పటికినీ గొలుసు కాలువలపై ప్రభుత్వం దృష్టి పెట్టక పోవడం, గొలుసు కాలువలు కబ్జాకు గురౌతున్న అధికారులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. నాలా కన్వేర్షన్‌లు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారుల లాభాల కోసం వ్యవసాయ భూముల క్రయ విక్రయాలు జరుగుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పచ్చని పంట పొలాలు ప్లాట్లుగా రూపాంతరం చెందిన అనంతరం కూడా సంబంధిత అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా అలాంటి భూములకు ఇప్పటికీ రైతు బంధు లభిస్తున్నట్లు సమాచారం. ప్లాట్లుగా మారిన వ్యవసాయ భూములను రికార్డుల్లో మార్చే విషయంలో సంబంధిత సిబ్బంది, అధికారుల అలసత్వం కారణంగా లక్షలాది రూపాయల నిధులు పక్కదారి పడుతున్నాయి. ప్రభుత్వ రికార్డుల్లో ఈ స్థలాలు ఇంకా వ్యవసాయ భూములుగానే ఉన్నప్పటికీ, సంబంధిత మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు మాత్ర ం ఆయా స్థలాల్లో ఇళ్ల నిర్మాణాల కోసం అనుమతులు జారీ చేస్తుండ డం కొసమెరుపు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లో కబ్జాకు గురైన గొలుసు కాలువలను ఇప్పటి కైనా పునరుద్ధరించి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను స్థానికులు కోరుతున్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ప్రజలను భాగస్వాములను చేయాలి

### కరీంనగర్ కలెక్టర్ కర్ణన్




కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 10 (మనం న్యూస్)ః హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రజలు పాల్గొనేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంబేద్కర్ విగ్రహవిష్కరణ కార్యక్రమానికి జన సమీకరణ ఏర్పాట్లపై నియోజకవర్గ ఇంచార్జి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14న అంబేద్కర్ జయంతి రోజున హైదరాబాదులో నవభారత నిర్మాత భారతరత్న అంబేద్కర్ విగ్రహవిష్కరణ కార్యక్రమంలో ప్రతి నియోజవర్గం నుండి 3వందల మంది పాల్గొనేలా మండలాల వారీగా జన సమీకరణ చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గం నుంచి ప్రజలన తరలించేందుకు ఆరు బస్సులనే ఏర్పాటు చేసి, ప్రతి బస్సు లో ఒక లైజన్ అధికారి కార్యక్రమంలో పాల్గొని తిరిగి మండల కేంద్రాలకు చేరేవరకు బాధ్యతలు అప్పగించాలన్నారు. ఎంపీడీవో, ఎంపీఓ, డిప్యూటీ తహసిల్దార్ స్థాయి అధికారులను లైజన్ అధికారులుగా నియమించాలని అన్నారు. కార్యక్రమానికి వచ్చే వారికి బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, వాటర్ బాటిల్స్ ఏర్పాటు చేయాల తెలిపారు. ఈ కార్యక్రమం కోసం తీసుకెళ్లే 24 వాహనాలకు ఫ్లెక్సీలు అమర్చాలని, ఎస్కార్ట్ సిబ్బంది ఉండాలన్నారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడు, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జెడ్పి సీఈఓ ప్రియాంక, ఆర్డీవోలు ఆనంద్ కుమార్, హరి సింగ్, డి ఆర్ డి ఓ శ్రీలత, జిల్లా పరిశ్రమ కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నతానియల్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ ముందంజ

### ఎమ్మెల్యే ఆత్రం సక్కు



కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, ఏప్రిల్ 10 (మనం న్యూస్)ః సిఎం కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో పయనిస్తోందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. దేశ చరిత్రంలో ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలను అందిస్తోన్న కెసిఆర్ కే దక్కుతుందన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉత్తమ్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల మనసు దోచుకునేలా ఆదర్శపాలన సాగిస్తూ కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారన్నారు. తెలంగాణ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధికి జాతీయ పురస్కారాలు వస్తున్నాయని, సీఎం కేసీఆర్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్ రావు, ఎంపీపీ పెందోర్ మోతీరాం, జడ్పీటీసీ సభ్యులు దుర్పతబాయి, పాక్స్ చైర్మన్ శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గదవేణి మల్లేష్, వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు కుంరం నాణేష్, యూనుష్, ఫయాజ్, సెండే నారాయణ, మండలంలోని ఎంపీటీసీ సభ్యులు ,సర్పంచ్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్ద బోనాల ఇన్‌స్పైర్ యూత్ కార్యవర్గం



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 10 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా పట్టణం 22 వార్డు పెద్ద బోనాల ఇన్‌స్పైర్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా పంగ అరుణ్, ఉపాధ్యక్షులుగా గాదపాక నాగార్జున, కార్యదర్శిగా పంగ శివ, సహాయకార్యదర్శిగా పంగ మధుకర్, కోశాధికారిగా పంగ తిరుపతి, ఆర్గనైజర్స్‌గా పంగ రామకృష్ణ, లింగంపల్లి రాహుల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఎల్లమ్మ తల్లికి రసమయి ప్రత్యేక పూజలు



శంకరపట్నం, ఏప్రిల్ 10 (మనం న్యూస్)ః శంకరపట్నం మండలంలోని అంబాలాపూర్ గ్రామ ఎల్లమ్మ తల్లి జాతరలో సోమవారం పాల్గొన్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముంజ వసంత వెంకటేశం, గ్రామ గౌడ సంఘం సభ్యులు, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి సభ్యులు గాండ్ల తిరుపతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంట మహిపాల్, గ్రామ అధ్యక్షులు తుమ్మటి అనంతరెడ్డి, నాయకులు వెంకటేశం, తుమ్మల శ్యామ్ రావు, సతీష్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, సదానందం, ప్రవీణ్, గౌడ కులస్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రెండవ విడత గొర్రెల పంపిణీ పై అవగాహన సదస్సు



ముత్తారం,ఏప్రిల్ 10 మనం న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత గొర్రెల పంపిణీ విషయంపై ముత్తారం మండలంలోని యాదవులకు ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో కే.శ్రీనివాస్,మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్‌రెడ్డి,వెటర్నరీ డాక్టర్ అజయ్‌కుమార్‌లు గొర్రెల పెంపకం దార్ల సంఘాల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల సొసైటీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.